## 1998-99

### విలువలు కాపాడుతున్న జర్నలిస్టులు



నరేంద్ర స్మారక పోటీల్లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ చంద్రవదన్, మార్చ్‌పాస్ట్ చేస్తున్న విజయ్ హైస్కూల్ విద్యార్థులు.

నిజామాబాద్ ఫిబ్రవరి 24 - జర్నలిస్టుల కృషివల్లే సమాజంలో విలువలు మనగల్గుతున్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.వి. చంద్రవదన్ ఉద్ఘాటించారు.....

ఈనాడు

తేదీ: 25-2-1999

11/99

### ABOUT MY SCHOOL

VIEWS OF ALUMNI

Experiencing the pride of being the student of Vijay High School, experiencing the inner capabilities being put to use, achieving the best among all the institutions, remembering of school days, showers joy in my life.

The administrative and teaching staff acts as an ideal persona to me in the path of my life.



**Syed Irshad**
**S/o Sri Syed Yousuf**
**Batch : 1998-99,**
**Adm.No.1313**

### సెవెన్త్‌లో బాలికలదే పైచేయి

నిజామాబాద్, మే 17 (ప్రభాతవార్త): గత నెలలో జరిగిన ఏడవ తరగతి పరీక్షల్లో బాలికలు అత్యధిక సంఖ్యలో పాసయ్యారు అధిక మార్కులు సాధించిన వారిలో డి. శుష్మ విజయ్ పబ్లిక్ స్కూల్, ఆర్మూర్. 548 వివిజి. రమ్యశ్రీ విజయ్ పబ్లిక్ స్కూల్, నిజామాబాద్ 545, సిహెచ్. వివికె శ్వేత 543 మరియు జె. విశ్వనాథ్‌లు ఉన్నారు.

ఈ సందర్భంగా ఏడవ తరగతి పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు డిఇవో చెంగయ్య అభినందనలు తెలిపారు.

వార్త

తేదీ: 18-5-1999

12/99



మల్లెపూవు లాంటి పరుపులో
రోజా పూవులా ఉన్నాను కదూ!

## 1999-00

### రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

(స్పోర్ట్స్ కాంట్రిబ్యూటర్): నిజామాబాద్ జులై 20 (న్యూస్‌టుడే): ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ టి. వసంత తెలిపారు.

ఈనాడు

తేదీ 21-7-1999

13/99

### గుంటూరులో 23, 25న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు విజయ్ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక.

నిజామాబాద్ రూరల్, జులై 20 ప్రభాత వార్త) ఈ నెల 17వ తేదీన నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్ ట్రయిల్స్‌లో విజయ్ హైస్కూల్‌కు చెందిన 10 మంది విద్యార్థులు ఎంపికైనట్టు ఆ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి టి. వసంత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల18న హైదరాబాద్ లో నిర్వహించిన ఆరవ గోల్డెన్‌మైల్ ఓపెన్ స్టేట్‌మీట్ రేసులో గోపి, బాబక్ జగన్ పాల్గొన్నారని ఈ నెల 23, 25 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడానికి పవిత్రన్, అనిల్, సుదర్శన్, రిజ్వాన్, జగన్ మోహన్, లావణ్య, నీలిమ ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.

వార్త

తేదీ: 21-7-1999

14/99

### వినోదాన్ని నింపిన విన్యాసాలు

నిజామాబాద్ స్పోర్ట్స్, ఆగస్టు 16 (ప్రభాతవార్త) స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో చిన్నారి బాలలు ప్రదర్శించిన క్రీడా విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గత నాలుగేళ్ళ నుంచి జాతీయ దినోత్సవాల వేడుకల్లో జిల్లా విద్యాశాఖ పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులచే విన్యాసాల ప్రదర్శన ఏర్పాటు చేస్తోంది.

ఇతర స్కూళ్ళతో పాటు విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు చేసిన జానపద నృత్యం ప్రశంసలందుకుంది.

వార్త

తేదీ: 17-8-1999

15/99



### రోటరీ క్లబ్ క్రాస్ కంట్రీ రేస్ షురూ

నిజామాబాద్ రూరల్, సెప్టెంబర్ 8 (న్యూస్ టుడే): నిజామాబాద్ రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న యువజన కార్యక్రమంలో భాగంగా బుధవారం క్రాస్ కంట్రీ రేసు కబడ్డీ, అథ్లెటిక్స్ ప్రారంభమయ్యాయి. అయిదు కిలోమీటర్ల క్రాస్ కంట్రీ రేస్‌ను పట్టణంలోని రాజరాజేంద్ర చౌరస్తా వద్ద డాక్టర్ సి. జలపతిరావు జెండా ఊపి ప్రారంభించారు. మూడు కిలోమీటర్ల బాలికల క్రాస్ కంట్రీ రేసును గాంధీ చౌక్ వద్ద రోటరీ క్లబ్ అధ్యక్షుడు గౌతమ్ జెండా ఊపి ప్రారంభించారు. బాలుర బాలికల అథ్లెటిక్ ఈవెంటును క్లబ్ కార్యదర్శి ఎల్. గోపాల్‌రెడ్డి, ప్రాజెక్ట్ చైర్మన్ కె. నర్సయ్యలు ప్రారంభించారు.

**విజేతలు వీరే :**

బాలుర షాట్‌పుట్‌లో ప్రథమ స్థానాన్ని జి. పవిత్రన్ (8.90మీ).... బాలికల షాట్‌పుట్‌లో ప్రథమ స్థానాన్ని ఎం.ఎస్. గంగాసరిత (6. 69మీ), డి. స్రవంతి (6.15మీ) ద్వితీయ స్థానం....... బాలికల డిస్కస్‌త్రోలో ప్రథమ స్థానాన్ని డి. స్రవంతి (15.54మీ)....... అయిదు కిలోమీటర్ల బాలుర క్రాస్ కంట్రీ రేస్‌లో సుదర్శన్ వ్యాస్‌లు విజయ్ పబ్లిక్ స్కూలు విద్యార్థినీ విద్యార్థులు విజయం సాధించారు.

ఈనాడు

తేదీ 9-9-1999

16/99

### ABOUT MY SCHOOL

VIEWS OF ALUMNI

I am really proud to be the student of Vijay Public School – the best school in the district. All the memories of our school are precious, especially those during talent shows.

I would like to thank the management and my teachers for celebrating ‘Silver Jubilee’ and wish it a grand success.



**Dr. P. Divya Chandana**
**B.P.T**
**D/o Sri P. Keshav Reddy**
**Batch : 1996-97,**
**Adm.No.1912**
**Occupation :**
Doctor